بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 09.05.2025 (Telugu)**

## ఘజ్వాత్, సరాయా నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన ప్రస్తుత యుద్ధ నేపథ్యంలో దుఆలకు పిలుపు

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 09.05.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహు ల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఘజ్వ మౌతా (యుద్ధ) వివరాలు ఇంకా ఇట్లు ప్రస్తావించబడెను. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించారు. మౌతా యుద్ధం రోజున నా చేతిలో తొమ్మిది ఖడ్గాలు విరిగినవి. వెడల్పైన ఒక యెమెన్ ప్రాంత ఖడ్గం మాత్రమే నా చేతిలో మిగిలెను. ఈ కథనంతో తెలుస్తున్న దేమనగా ముస్లింలు అన్యారాధకులను బాగా హత్య చేశారు. లేనిచో వారు అన్యారాధకుల నుండి తప్పించుకోవడం కష్టమేయది. ముస్లింల సంఖ్య మూడు వేలు మాత్రమే ఉండగా అన్యారాధకుల సంఖ్య రెండు లక్షల కంటే ఎక్కువే ఉండెను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. కఠినమైన సమస్యలను కొందరు అర్థం చేసుకుంటారు మరికొందరు అర్థం చేసుకోలేరు. కావున అర్థం చేసుకున్న ప్రజలు ఇతరులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంటుంది. అర్థం చేసుకోలేని ప్రజలు స్వయంగా గ్రహించకపోవచ్చు లేదా వారి హృదయం ఏదో పాపం వలన దేవుని శుభాన్ని అకర్షించుటకు సిద్ధంగా ఉండకపోవచ్చును. కఠినమైన ఈ అంశాలు సాధారణంగా రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి సూక్ష్మమైన తత్వాలతో కూడిన జ్ఞానపరమైన అంశాలు. ఉదా॥ దైవ ఏకత్వం. దేవుడు ఒక్కడే అనే దీని భాగాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోగలడు. దీని తదుపరి అంశాలు అనగా ఆధ్యాత్మిక సూక్ష్మమైన విషయాలు అనగా మానవుని ప్రతి పని మీద అల్లాహ్ తఆలా ఏకత్వపు ప్రభావం పడుతుంది. ఇందుకు ఒక విజ్ఞానుని ఆవశ్యకత ఉంటుంది. ఈ సమస్యలను ఇతరులకు నచ్చ చెప్పాలంటే ఒక విద్యావంతుని అవసరముంటుంది. ప్రతి వ్యక్తి ఈ నాజూకైన విషయాలను వెలికితీయలేడు. కానీ పవిత్ర ఖుర్‌ఆన్ రెండవ దేవుణ్ణి నమ్మదనే విషయం ప్రతి ఒక్కడు తప్పక అర్థం చేసుకోగలడు. రెండవ విషయం ఏమనగా ఇటువంటి ఉద్దేశాలు విద్యాపరమైనవి కాకున్నా అవి పోలికలు లేదా సారూప్య రూపక భాషలో ప్రస్తావించబడినవి. సాధారణ ప్రజలు ఆ భాషను అర్థం చేసుకోక పోవడం వలన వాటికి వాస్తవదూరమైన భావాలు చెప్తుంటారు. ఉదా॥ పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒక సంఘటన సంభవించినది. సిరియా యుద్ధంలో హజ్రత్ జాఫర్ (రజి) అమరులై నప్పుడు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జాఫర్ మరణంపై రోధించే వారెవరు లేరా!

ప్రజలు వెళ్లి ఏడ్వాలని వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం కాకుండెను. దుఃఖాన్ని వ్యక్తపరచుటకు ఇదొక సారూప్య రూపకం వాడబడెను. అనగా మా సోదరుడు కూడా మరణించాడు. అయినను మేము సహనం పాటిస్తున్నాం. కానీ అన్సార్ ఈ వాక్యాన్ని బాహ్యంగా అర్థం చేసుకొని స్త్రీలను హజ్రత్ జాఫర్ (రజి) ఇంటికి పంపారు. వారు అక్కడికి వెళ్లి ఏడ్వడం, రోధించడం మొదలు పెట్టిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే ఇట్లనిరి. నా ఉద్దేశం ఇది కాకుండెను. కావున ఒక వ్యక్తి వెళ్లి వారిని ఇలా ఏడ్వకూడదని చెప్పెను. వారు నా మాట వినడం లేదని అతడు తిరిగి వచ్చి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకొనెను. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారి తలలపై దుమ్ము పోయండి. అనగా వారిని వదిలి పెట్టుము, వారంతట వారే మౌనం పాటింతురు. కానీ ఒక వ్యక్తి ఈ మాటను కూడా బాహ్య రూపంలో అర్థం చేసుకొని నిజంగానే దుమ్ము పోయడం మొదలు పెట్టెను. నువ్వు మాటను ఏమాత్రం అర్థం చేసుకోలేదని హజ్రత్ అయిషా రజియల్లాహు అన్హా అతణ్ణి కోపగించుకొనిరి.

అల్లామా ఇబ్నె కసీర్ పుస్తకం అల్‌బదాయా వన్నహాయాలో మౌతా యుద్ధ అమరుల ప్రస్తావన తర్వాత ఇట్లు వ్రాయబడెను. ముస్లిం అమరుల సంఖ్య 12 ఉండెను. ఇంకొన్ని కథనాలలో అమరుల సంఖ్య ఇంకా ఎక్కువ కూడా వ్రాసి ఉంది. సారాంశమేమనగా ఇది చాలా గొప్ప మహిమ. ఎందుకనగా రెండు సైన్యాలు పోటీపడినవి. దైవ మార్గంలో యుద్ధం చేస్తున్న సైనికుల సంఖ్య మూడు వేలు మాత్రమే ఉండెను. కానీ వ్యతిరేక సైన్యంలో సైనికుల సంఖ్య రెండు లక్షల కంటే అధికముండెను. అయినను ముస్లింలు కేవలం 12 మంది లేదా చాలా కొద్ది సంఖ్యలోనే అమరులైనారు. కానీ చాలా ఎక్కువ సంఖ్యలో అన్యారాధకులు నరకంలో పంపబడిరి.

ఇంకా మరొక సరయ్య ప్రస్తావన లభిస్తుంది. ఇది సరయ్య హజ్రత్ అమ్ర్ బనిల్‌ఆస్ (రజి) అనబడుతుంది. ఈ సరయ్య హిజ్రి 8వ సం॥ జమాదిఉస్సానీ నెలలో జరిగినది. ఇబ్నె ఇస్‌హాక్ తప్ప మిగతా వారందరు ఈ సరయ్య మౌతా యుద్ధం తర్వాత హిజ్రీ 8వ సం॥ జమాదిఉల్ ఊలాలో జరిగెననే విషయంతో ఏకీభవిస్తున్నారు. ఈ సరయ్యకు గల కారణమేమనగా బనూ ఖజాఅకు చెందిన ఒక పక్షం మదీనా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో దాడి చేయుటకు గుమి కూడుతున్నదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందెను. వారిని శిక్షించుటకు హజ్రత్ అమ్ర్ బనిల్‌ఆస్ (రజి)ను పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వీరి (రజి) నాయకత్వంలో మూడు వందల మంది ముహాజిరీన్ (వలసదారులు), అన్సార్ (మదీనా ముస్లింలు)ల సైన్యాన్ని సిద్ధం చేసిరి. ఇందులో మూడు వందల అశ్వరోహణులుండిరి. వారు సల్లం హజ్రత్ అమ్ర్ (రజి) కొరకు ఒక తెల్ల రంగు పతాకాన్ని కట్టిరి. దానికి తోడుగా మరొక నల్ల రంగు జెండా కూడా ఇచ్చిరి. వారు (రజి) యుద్ధంలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండిరి. ఇలాగే యుద్ధ కళలు కూడా మంచిగా తెలిసి ఉండిరి. వారి (రజి) యుద్ధ నైపుణ్యత వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సైనికాధికారిగా నియమించిరి.

ఇస్లాం సైన్యం బయలు దేరెను. ఇది రాత్రి పూట ప్రయాణం చేస్తూ, పగలు గుప్తంగా ఉండేది. తుదకు అది జుజామ్ తెగ ప్రాంతంలో సలాసిల్ నామం గల ఒక చెలిమ సమీపానికి చేరుకొనెను. ఇదే

కారణం వలన ఈ యుద్ధాన్ని సరయ్యా జాతుస్సలాసిల్ అని కూడా అంటారు. చెలిమ సమీపానికి చేరుకున్నప్పుడు శత్రువుల సైన్యం చాలా పెద్దదని ముస్లింలకు తెలిసెను. మరింత సహాయం కొరకు హజ్రత్ అమ్ర్ (రజి) ఒక సందేశం హజ్రత్ రాఫి బిన్ మకీస్ (రజి) చేత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపునకు పంపిరి. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి) కొరకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒక జెండాను సిద్ధం చేసిరి. రెండు వందల మంది ముహాజిర్లు, అన్సార్‌ల సైన్యాన్ని వారి వెంట పంపబడెను. హజ్రత్ అబూబక్ర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) కూడా వీరిలో పాల్గొనిరి. హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి)ను పంపుతూ వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. అక్కడికి చేరుకున్న తర్వాత హజ్రత్ అమ్ర్ సైన్యంలో చేరండి. అనగా ఒక్కటే సైన్యంగా మారండి, పరస్పరం విభేదించుకోకండి.

మొత్తమ్మీద వ్రాయబడిన వివరాల ప్రకారం ముస్లింలు అక్కడి నుండి బయలు దేరి, శత్రువుల ప్రాంతానికి చేరుకొని శత్రువుల సైన్యాన్ని నలిపివేసి, దానిపై విజయం సాధించిరి. శత్రువులు గుమి కూడుతున్న ప్రాంతానికి ముస్లింలు చేరుకున్నప్పుడు శత్రువులు అక్కడి నుండి పారిపోయారని, వారు చెల్లాచెదురైనారని ముస్లింలకు తెలిసింది. ముస్లింలు వారిని వెంబడించిరి. తద్వారా ఒక చిన్న వర్గంతో వారు పోటీ పడిరి. ఫలితంగా వారు దాడి చేసి వారిని ఓటమికి గురి చేసిరి. మిగతా శత్రువులందరు పారిపోయారు.

ఇలాగే మరో యుద్ధం 'సరయ్య హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి) అనబడుతుంది. ఈ సరయ్యకు వేరే నామములు కూడా ఉన్నాయి. ఈ సరయ్యను సరయ్య సైఫుల్ బహ్ర్ అని కూడా అంటారు. సైఫుల్ బహ్ర్ అనగా సముద్ర తీరం అని అర్థం. ఈ సరయ్యలో అనుచరులు (రజి) ఎర్ర సముద్ర తీరాన విడిది చేసినందున ఈ యుద్ధాన్ని సరయ్య సైఫుల్ బహ్ర్ అని అంటారు. ఈ సైన్యాన్ని ఆకులు తినే సైన్యం అని కూడా అంటారు. ఎందుకనగా ఈ సరయ్య సందర్భంన ఒకప్పుడు అనుచరులు చెట్ల ఆకులు తినవలసి వచ్చెను. ఈ సరయ్యకు సైనాకాధికారిగా హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ (రజి) ఉండిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు వందల ముహాజిర్లు, అన్సార్లతో కూడిన సైన్యాన్ని ఇచ్చి బనూ జుహైనహ్ యొక్క ఒక తెగ వైపు పంపిరి. ఈ సైన్యంలో హజ్రత్ ఉమర్ (రజి) కూడా పాల్గొనిరి. ఈ సరయ్య ఉద్ధేశం ఇట్లు ప్రస్తావించబడెను. మక్కా ఖురైషీల ఒక బృందం ధాన్యం తీసుకొని సముద్ర తీరం వెంట సిరియా నుండి మక్కాకు వెల్తుండెను. కావున జుహైనహ్‌లోని ఒక తెగ వైపున దాడుల ప్రమాదముండెను. ఇది హుదైబియా శాంతి ఒప్పంద సమయం. జుహైనహ్ తెగ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మిత్ర పక్షంగా ఉండెను. కావున వారు సల్లం ఎంతో దూరదృష్టితో ఆలోచిస్తూ ఒక రక్షణ సైన్యాన్ని జాగ్రత్త కొరకు వారి వైపు పంపిరి. తద్వారా సిరియా నుండి వస్తున్న ఖురైష్ బృందంతో పోటీ పడకూడదని, ఫలితంగా శాంతికి విఘాతం, పరస్పర ఒప్పంద ఉల్లంఘన సాకు ఖురైష్‌కు లభించకూడదని ఇలా చేయబడెను. ఈ అనుచరులు ఎవరితోనో యుద్ధం చేయుటకు బయలు దేరలేదని దీనితో తెలుస్తుంది. అందుకే 15 రోజుల కంటే ఎక్కువ కాలం అక్కడి విడిది చేసినను ఎలాంటి యుద్ధ ప్రస్తావన లభిచందు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్ మరియు భారత్ మధ్య తెలెత్తిన యుద్ధ పరిస్థితి కొరకు

చాలా దుఆ చేయండి. పర్సపరం సంధి, శాంతి వాతావరణం ఏర్పాటగు గాక! ఎందుకనగా ప్రస్తుతం వినియోగించబడుతున్న ఆయుధాలతో పౌరులే మరణిస్తారు, మరణిస్తున్నారు. ఇప్పుడు యుద్ధం క్రొత్త రూపం దిద్దుకుంటుంది. ఇరు పక్షాల మధ్య సంధి కుదరాలని, తద్వారా పెద్ద నష్టం నుండి తప్పించుకోవాలని దుఆ చేయవలెను. ప్రస్తుతం సోషల్ మీడియా లేదా ఇంటర్నెట్ మాధ్యమాలు, ఎల్క్ట్రానిక్ మీడియా లేదా మెసేజస్‌లలో ప్రతి ఒక్కరు స్వతంత్రంగా వ్యాఖ్యానిస్తు తమకు ఇష్టమొచ్చినట్లు స్పందిస్తుంటారు. దీని వలన లాభం తక్కువ నష్టం ఎక్కువ జరుగుతుంది. మేము ఏమి ఆశిస్తున్నామో బహిరంగంగా చెప్తుంటారు. అహ్మదీయులు ఇలా స్పందించకూడదు. ఇలా వ్యక్తపరచడంతో లాభం తక్కువ నష్టం ఎక్కువ కలుగుతుంది. సందేశం ఇవ్వాలని ఎవరైనా ఎక్కువ ఉత్సాహం కలిగి ఉన్నచో శాంతి, భద్రతల సందేశం ఇవ్వండి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ జీవిత చివరి కాలంలో "శాంతి సందేశం" అను పుస్తకాన్ని రచించిరి. అందులో వారిదే సందేశమందించారు. అందులో శాంతి, సంధి సందేశముండెను. దీనిని ప్రతి అహ్మదీ జ్ఞాపకముంచుకోవలెను. ఇందు కొరకే ప్రయత్నించవలెను. అమాయక ప్రజల ప్రాణ నష్టం నుండి అందరిని రక్షించుగాక! కొన్ని పెద్ద శక్తులు దీనిని పెంచుటకు కృషి చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇరు దేశాలు యుద్ధం చేసుకుంటూ నష్ట పోవాలని, బలహీన పడాలని, తమ ఆయుధాల విక్రయాలు జరగాలని పెద్ద శక్తులు కోరుతున్నాయి. వారి కుట్రల నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! ఇలాగే మధ్య ప్రాచ్చ (మిడిల్ ఈస్ట్) ప్రజల కొరకు కూడా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారికి కూడా సౌలభ్యాలను కలిగించుగాక! తద్వారా వారు శాంతియుతంగా తమ దేశంలో నివసింతురు గాక! బాహ్యంగా శాంతికి ఎలాంటి అవకాశం కన్పించడం లేదు. వారిని అక్కడి నుండి తరిమి వేయాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. ముస్లిం దేశాలకు అల్లాహ్ తఆలా సద్బుద్ధి ప్రసాదించుగాక! వారిలో ఐక్యత ఏర్పడు గాక! వారిలో ఐక్యత ఏర్పడినచో అనేక సమస్యలు పరిష్కారం కావచ్చును.

ప్రపంచ యుద్ధం సంభవించినచో తాము సురక్షితంగా ఉంటామని భావించే కొందరు ప్రజలు, కొన్ని దేశాల ఆలోచన పొరపాటే. ఇది అందరిని అవహించుకొనును. ఈ తప్పుడు భావాన్ని ప్రతి ఒక్కరు వీడవలెను. నేను సదా చెప్తున్నట్లు అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లడమే దీనికి పరిష్కారం. అదొక్క మార్గమే వీరిని రక్షించగలదు. ఇది తప్ప మరో మార్గం లేనే లేదు. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

---

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا ۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔